క్లుప్తంగా

జోరుగా మిరపనాట్లు



పుల్లలచెరువులో మిరప మొక్కలు నాటుతున్న కూలీలు

పుల్లలచెరువు: మండలంలోని పలు గ్రామాల్లో వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. ఇటీవల అల్ప పీడన ప్రభావంతో మండలంలోని పలు గ్రామాల్లో ఒక మోస్తరు వర్షాలు కురిశాయి. దీంతో బోరు బావుల్లోను, చెరువుల్లో నీరు నిల్వ చేరింది. దీంతో వ్యవసాయ పనుల్లో రైతులు బిజీగా ఉన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో మిరప పంటను అధికంగా సాగు చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో చెరువులకు నీరు రావడంతో వాటి కింద వరి పంట సాగు చేయడానికి రైతులు సిద్ధమయ్యారు.

శివాలయంలో చోరీకి విఫలయత్నం



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్‌ఐ

దొనకొండ: మండలంలోని మంగినపూడిలో వెలసిన శివాలయంలో గుర్తు తెలియని వ్యక్తులు బుధవారం అర్ధరాత్రి చోరీకి విఫలయత్నం చేశారు. ఎస్‌ఐ కె.విజయ్‌కుమార్ తెలిపిన వివరాలు.. ఇద్దరు వ్యక్తులు శివాలయంలో ప్రవేశించారు. పూలు సామగ్రి ధ్వజ స్తంభం దగ్గర పెట్టి పూజ చేసే సమయంలో గ్రామస్తులు గమనించడంతో చిల్ల చెట్లలోకి పరుగు తీశారు. గ్రామస్తులు వెంబడించినా దొరక లేదు. వెంటనే పోలీసులు కూడా వెళ్ళి సంఘటనా స్థలాన్ని పరిశీలించి దుండగులు తీసుకొచ్చిన మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. వారు గుప్త నిధుల కోసం వచ్చారా, లేదా, చోరీకి వచ్చారా అనే విషయం తెలియాల్సి ఉంది.

వరి సాగులో మెళకువలు పాటించాలి



చింతలపూడిలో సలహాలు ఇస్తున్న ఏఓ ఫరూక్

ముండ్లమూరు: రైతులు వరి సాగులో నూతన యాజమాన్య పద్ధతులు పాటించాలని మండల వ్యవసాయాధికారి ఎండీ ఫరూక్ తెలిపారు. చింతలపూడిలో శుక్రవారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. జెడ్‌బీఎన్‌ఎఫ్ సిబ్బంది ప్రభాకర్, వేణుగోపాల్, అశోక్, వ్యవసాయ సిబ్బంది నరేంద్రకుమార్, అబ్దుల్ రజాక్, రైతులు పాల్గొన్నారు.

విమానాశ్రయాన్ని అభివృద్ధి చేయండి

దర్శి: దొనకొండలోని విమానాశ్రయాన్ని అభివృద్ధి చేయాలని దర్శి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పుట్లూరి కొండారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం పాత విమానాశ్రయాలను అభివృద్ధి చేస్తూ.. దొనకొండ విమానాశ్రయాన్ని పక్కనపెట్టడం బాధాకరమన్నారు. ఒంగోలులో విమానాశ్రయం పెట్టాలన్న పార్లమెంటు సభ్యుడు మాగుంట శ్రీనివాసులరెడ్డి.. దొనకొండ అభివృద్ధిని అడ్డుకున్నారని విమర్శించారు. తమ డిమాండ్ కోసం అధ్యక్షులు వైఎస్ షర్మిలా రెడ్డితో నిరసనకు దిగుతామని హెచ్చరించారు.

శ్రావణ శుక్రవారం ప్రత్యేక పూజలు

త్రిపురాంతకం: శ్రావణ శుక్రవారం సందర్భంగా బాలాత్రిపురసుందరీదేవి, పార్వతి త్రిపురాంతకేశ్వరస్వామి వారి ఆలయం భక్తులతో కిక్కిరిసింది. ఆలయాల్లో ఉదయం నుంచి అమ్మవారు, స్వామివారి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. బాలాత్రిపురసుందరీదేవికి ప్రత్యేకంగా కుంకుమార్చనలను భక్తులు నిర్వహించారు. స్వామివారికి అభిషేకాలు జరిగాయి.

ముమ్మరంగా వరి సాగు నాట్లు

దొనకొండ: మండలంలోని చందవరం గ్రామంలో సాగర్ కాలవ కింద రైతులు సాగు చేస్తున్న వరి సాగు నాట్లను మండల వ్యవసాయాధికారి ఎన్.లక్ష్మీనారాయణ శుక్రవారం పరిశీలించారు. ఈ ఏడాది చందవరం పంచాయతీలో 1000 ఎకరాలు వరి సాగు చేసేందుకు రైతులు సమాయత్తం అవుతున్నారన్నారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచన, సలహాలందజేశారు. నాటు వేయడానికి 15 రోజుల ముందుగానే దమ్ము చేసి గట్లు పెట్టుకుని పొలాన్ని సిద్ధం చేసుకోవాలన్నారు. పీఎం కిసాన్ పథకంలో బయోమెట్రిక్ వేయని వారు వేయాలన్నారు. అనంతరం బట్టీపాడు, పోలేపల్లి గ్రామాల్లో జరుగుతున్న ఇ-పంట నమోదును వ్యవసాయాధికారి పరిశీలించారు.

ఇది అవమానం


కురిచేడు: ప్రభుత్వ పాఠశాలల్లోని బాత్‌రూంల ఫొటోలు క్యాప్చర్ చేసేపనిని వెల్ఫేర్ అసిస్టెంట్లకు అప్పగించటం అవమానించటమే వారు మండి పడ్డారు. వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రాన్ని ఎంపీడీఓ ఆర్‌వీఎస్ ప్రసాదరావుకు శుక్రవారం అందజేశారు. సచివాలయ ఉద్యోగులు కూడా ప్రభుత్వ ఉద్యోగులేనని, జీతంలో చిరు ఉద్యోగులమైనా ఆత్మాభిమానంలో, విద్యార్హతలో ఉన్నతులమని వ్యాఖ్యానించారు. నాయకులు సీహెచ్ నాగమూర్తి పాల్గొన్నారు.

కఠిన చట్టాలు తేవాలి



ప్రాణం పోసేవారికి రక్షణ కల్పించాలి. వైద్యులపై దాడులు జరిగితే తీసుకునే చర్యలు తీవ్రంగా ఉండేలా కఠిన చట్టాలు తీసుకురావాలి. వైద్యుల జోలికొస్తే భయపడేలా ఆ చట్టాలు ఉండాలి.

– డాక్టర్ బ్లెస్సి, చందలూరు పీహెచ్‌సీ వైద్యురాలు



మహిళా కానిస్టేబుల్‌ను నియమించాలి



రోజు రోజుకూ మహిళలపై దాడులు పెరిగిపోతున్నాయి. ప్రభుత్వ వైద్యశాలలో పనిచేసే మహిళా సిబ్బందికి రక్షణ కల్పించటం ఎంతో అవసరం. నైట్ డ్యూటీల్లో పనిచేసే సిబ్బంది రక్షణ కోసం లేడీ కానిస్టేబుల్‌ను నియమించాలి. అలా కాని పక్షంలో కనీసం మహిళా హోంగార్డులను అయినా నియమించగలిగితే నైట్ డ్యూటీలకు వెళ్లే మహిళా సిబ్బందికి ఎంతో ధైర్యంగా ఉంటుంది. దీంతో పాటు వైద్యశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. రాత్రి వేళల్లో కొందరు వ్యక్తులు మద్యం తాగి వైద్యశాలలో సంచరిస్తున్నారని సిబ్బంది ఫిర్యాదు చేస్తున్నారు. సామాజిక ఆరోగ్య కేంద్రానికి పటిష్ట సెక్యూరిటీ అవసరం.

– వి.నాగమహేశ్వరి, సూపరింటెండెంట్, సామాజిక ఆరోగ్యకేంద్రం, పెద్దదోర్నాల

ప్రకాశం పంతులు సేవలు మరువలేనివి



పెద్దారవీడులో ప్రకాశం పంతులు చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న గ్రంథపాలకులు, విద్యార్థినులు



ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

పుల్లలచెరువు:

టంగుటూరి ప్రకాశం పంతులు సేవలు మరువలేనివి అని కేజీబీవీ ప్రిన్స్‌పాల్ లిల్లీప్రకాశ్ వాణి అన్నారు. శుక్రవారం ప్రకాశం పంతులు 153 వ జయంతి వేడుకలను కేజీబీవీలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాశం పంతులు చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

ప్రకాశం పంతులుకు నివాళి

పెద్దారవీడు: మండల కేంద్రం పెద్దారవీడు శాఖ గ్రంథాలయంలో స్వాతంత్ర సమర యోధులు, ఏపీ మొదటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు 153వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి గ్రంథపాలకులు ఏర్వ వెంకటేశ్వర రెడ్డి పూలమాల వేసి శుక్రవారం నివాళులర్పించారు. కార్యక్రమానికి విశ్రాంతి ఉద్యోగి గొట్టం వెంకటేశ్వరరెడ్డి, బొమ్మబోయిన శంకర్, కళాశాల విద్యార్థినిలు, స్థానికులు పాల్గొన్నారు.

దర్శి: టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా మండలంలోని పోతవరంలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పాఠశాలలో తెలుగు భాష, రాత మెరుగు పరచడం, మెటీరియల్‌ను సీనియర్ ఉపాధ్యాయులు అట్లూరి రామారావు ఆధ్వర్యంలో అట్లూరి కోటిలింగమ్మ, నాగయ్య చారిటబుల్, ఎండ్లూరు, సంతనూతలపాడు ఆర్థిక సహాయంతో పంపిణీ చేశారు. హెచ్‌ఎం ధనిరెడ్డి వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు బసంతి, ఖాశీం, కల్పన, వీరాంజనేయులు, వి. రవిబాబు, బి. శ్రీనివాసరావు, ఇ. వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, బి. నాగార్జున పాల్గొన్నారు.

ముండ్లమూరు: ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఎస్‌ఐ వై. నాగరాజు అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరంలో ప్రకాశం పంతులు చేసిన త్యాగం మరువలేనిదని గుర్తు చేశారు. ఆయన చదువకు ఇచ్చన ప్రాధాన్యతను వివరించారు. 1927లో సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా ఎదురొడ్డి పోరాడిన ధైర్యవంతుడని పేర్కొన్నారు. సిబ్బంది వెంకటేశ్వర్లు, మరియ బాబు తదితరులు పాల్గొన్నారు.



దర్శి: ప్రకాశం పంతులు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



ముండ్లమూరు: ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఎస్‌ఐ నాగరాజు , సిబ్బంది

వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే చంద్రశేఖర్



పుల్లలచెరువులో నూతన దంపతులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే చంద్రశేఖర్

పుల్లలచెరువు: మండలంలోని పలు గ్రామాల్లో జరిగిన వివాహ కార్యక్రమాల్లో శుక్రవారం యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొన్నారు. పుల్లలచెరువులో వైఎస్సార్ సీపీ కోఆప్షన్ సభ్యుడు యూసఫ్ సాహెబ్ కుమారుడి వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. దీంతో పాటు కవలకుంట్లలో నారు వారి వివాహ కార్యక్రమంలో, నాయుడుపాలెంలో కొమ్ము వారి వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యేతో పాటు వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ వాగ్యానాయక్, సర్పంచ్ ఎ.కోటిరెడ్డి, ఎంపీటీసీ రాములు, నాయకులు రోసిరెడ్డి, సుబ్బారెడ్డి, జానకిరఘు, కాశయ్య, ప్రసాద్, కోటిరెడ్డి, దానియేలు, వాసు ఉన్నారు.

కంది పంటలో పొలంబడి

పెద్దారవీడు: మండలంలోని గొబ్బూరులో కంది పంటలో పొలంబడి కార్యక్రమం వ్యవసాయాధికారి కే బుజ్జిబాయి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ కంది పంటను పరిశీలించగా శత్రు పురుగులు, మిత్ర పురుగులు, పురుగు మందుల ఉపయోగాల పట్ల అవగాహన కల్పించారు. కంది పంటలో వాడాల్సిన పురుగు మందులు, హాని చేసే పురుగు లక్షణాలు, పొలాల్లో ఏ విధంగా పురుగులు గుర్తించాలి అనే అంశాలపై వివరించారు. అలాగే చట్లమిట్ల, బోయదగుంపుల గ్రామాల్లో సాగు చేయని పొలాలను సందర్శించారు. కార్యక్రమంలో వీఏఏలు రఫీ, విజయలక్ష్మి, సోమ్లానాయక్, రైతులు పాల్గొన్నారు.



గొబ్బూరులో కంది పంటపై రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఓ బుజ్జిబాయి

మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ

పెద్దారవీడు: మొక్కలు పెంచడంతో పర్యావరణ పరిరక్షణ సాధించవచ్చని ప్రధానోపాధ్యాయుడు గుర్రపుసాల చంద్రశేఖర్ అన్నారు. అజల్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండల పరిధిలో ప్రగళ్లపాడు గ్రామం ఎంపీపీ, బద్వీడు గ్రామం ప్రాథమికోన్నత పాఠశాల, సానికవరం గ్రామం సచివాలయం, పొలాల్లో 500 మొక్కలు శుక్రవారం నాటారు. సర్పంచ్ మూల రమణారెడ్డి మాట్లాడుతూ పర్యావరణం కాపాడుకోవాలంటే విరివిగా మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో సంస్థ చైర్మన్ కే ప్రభుదాసు, హెచ్‌ఎం జీ వెంకట్రావు, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రగళ్లపాడు ఎంపీపీ స్కూల్‌లో మొక్కలు నాటుతున్న హెచ్‌ఎం జి చంద్రశేఖర్

శుభకార్యాల్లో బూచేపల్లి



వెంకటాపురం గ్రామంలోని చిన్న అంజయ్య కుమార్తెను ఆశీర్వదిస్తున్న శివప్రసాదరెడ్డి



దర్శి కన్వీనరు వెన్నపూస వెంకటరెడ్డి కుమార్తెను ఆశీర్వదిస్తున్న వెంకాయమ్మ,శివప్రసాదరెడ్డి

దర్శి: నియోజకవర్గంలోపలు గ్రామాల్లో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకుల ఇళ్లల్లో గురువారం జరిగిన శుభకార్యాల్లో దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పాల్గొన్నారు. తాళ్ళూరు మండలం మాధవరం గ్రామంలోని కార్యకర్త కుమార్తె వివాహానికి, దర్శి మండల కన్వీనరు వెన్నపూస వెంకటరెడ్డి కుమార్తె వివాహానికి, దర్శి మండలం వెంకటాపురం గ్రామం నాయకులు రేగుల చిన్న అంజయ్య కుమార్తె ప్రవల్లిక వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

వ్యర్థ భూములు గుర్తించండి

ముండ్లమూరు: మండలంలో సాగుకు అనుకూలంగా ఉండి గత మూడేళ్లగా సాగు చేయని వ్యర్ధ భూములను గుర్తించాలని మండల ప్రత్యేకాధికారి పీవీ రమణ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. గత మూడు, నాలుగు ఏళ్లగా సాగు చేయకుండా ఉన్న భూముల వివరాలు సేకరించాలన్నారు. సర్వే నంబర్ల వారిగా సాగుకు అనుకూలంగా ఉండి సాగు చేయక పోవడానికి కారణాలను గుర్తించాలని కోరారు. ఇ- క్రాప్‌లో నమోదు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఏఓ ఫరూక్, వీఆర్వోలు, వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

యర్రగొండపాలెం: స్థానిక 132/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్, పుల్లలచెరువు మండలంలోని చాపలమడుగు 33 కేవీ ఫీడర్, త్రిపురాంతకంలోని 33 కేవీ ఫీడర్లలో శనివారం మరమ్మతులు చేపడుతున్నామని, ఈ కారణంగా ఆయా సబ్ స్టేషన్‌ల పరిధిలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్‌లో తీవ్ర అంతరాయం కలుగుతుందని ఆ శాఖ ఏఈ టి.అల్లూరయ్య తెలిపారు. యర్రగొండపాలెంలోని 132/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని యర్రగొండపాలెం, బోయలపల్లి, చాపలమడుగు గ్రామాల్లో, చాపలమడుగు ఫీడర్ పరిధిలోని పుల్లలచెరువు, మిల్లంపల్లి, త్రిపురాంతకం ఫీడర్ పరిధిలోని త్రిపురాంతకం, అయ్యబొట్లపల్లి గ్రామాల్లో విద్యుత్‌లో అంతరాయం ఏర్పడుతుందని, ఈ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

గ్రామ సభలో ప్రొటోకాల్ పాటించని అధికారులు



త్రిపురాంతకం మండలం దూపాడులో నిర్వహించిన గ్రామసభలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి



వృత్తంలోని వ్యక్తి మల్లాపాలెం సర్పంచ్



దొనకొండ: మాట్లాడుతున్న తహసీల్దార్ రమాదేవి

పుల్లలచెరువు: రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం నిర్వహించిన ఉపాధి హామీ గ్రామసభల్లో అధికారులు ప్రొటోకాల్ మరిచారు. సర్పంచ్‌ల భాగస్వామ్యంతో గ్రామాల్లో పనులు గుర్తించి వాటిని సభలో ఆమోదం తెలిపేలా ఉత్తర్వులు ఉన్నా మండలంలోని కొన్ని చోట్ల ప్రొటోకాల్ పాటించలేదు. మల్లాపాలెం సర్పంచ్ రవణరెడ్డి మాట్లాడుతూ సభలో ఉన్న అధికారులు ప్రొటోకాల్ పాటించలేదని, ప్రొటోకాల్ లేని వ్యక్తులకు అధికారులు ప్రాధాన్యం ఇచ్చారని, అధికారులు ఇలా చేయడం పద్ధతి కాదని అన్నారు. ప్రభుత్వం ప్రతి పంచాయతీకి నోడల్ అధికారిని నియమించింది కానీ కొన్ని చోట్ల వారు లేకుండానే గ్రామసభలు నిర్వహించారు. చాపలమడుగులో జరిగిన గ్రామ సభలో సర్పంచ్ సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి అందరి సహకారం ఎంతో అవసరమని, ఉపాధి హామీ పనుల ద్వారా గ్రామాభివృద్ధి సాధించేందుకు కృషి చేద్దాం అన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో పనుల గుర్తింపు

త్రిపురాంతకం: గ్రామీణ ప్రాంతాల్లో జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టే పనులు గుర్తించేందుకు గ్రామసభలు ఏర్పాటు చేసినట్లు అధికారులు వివరించారు. త్రిపురాంతకం మండలంలో గ్రామ సచివాలయాల వద్ద శుక్రవారం గ్రామసభలు నిర్వహించారు. మండలంలోని త్రిపురాంతకం, దూపాడులో ఏర్పాటు చేసిన గ్రామసభల్లో ప్రత్యేకాధికారి వండర్‌మెన్, ఎంపీడీవో వరప్రసాద్, ఈఓపీఆర్‌డీ మురళీమోహన్, ఇన్‌చార్జి ఎంపీపీ రిబకమ్మ, గ్రామసర్పంచ్‌లు పొన్న వెంకటలక్ష్మి, అనూష, చెన్నలక్ష్మమ్మ, మిట్టపాలెంలో తహసీల్దార్ శ్రీనివాసరావు పాల్గొన్నారు. గ్రామసభల్లో ప్రధానంగా సిమెంట్ రోడ్లు, పంటకాలువలు, హార్టీకల్చర్, సెరీకల్చర్ వంటి ఇతర పనులు గ్రామాల్లో చేపట్టాలని ప్రజల నుంచి అర్జీలు అందాయి. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

గ్రామ సభలతో అభివృద్ధి

దొనకొండ: మండలంలోని అన్ని పంచాయతీల్లో శుక్రవారం ఆయా పంచాయతీ సర్పంచ్‌ల అధ్యక్షతన ఉపాధి గ్రామ సభలు నిర్వహించారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కొంగలేటి గ్రేస్ రత్నకుమారి దేవానంద్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభలో తహసీల్దార్ బి.రమాదేవి మాట్లాడారు. గ్రామాల అభివృద్ధికి దోహద పడేందుకు గ్రామ సభలు ఏర్పాటు చేశారని చెప్పారు. మండలంలోని 18 పంచాయతీలకు సీసీ రోడ్లు, మురుగు కాలువలకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.3 కోట్లు మంజూరయ్యాయని ఎంపీడీఓ వి.వసంతరావు నాయక్ తెలిపారు. మండలంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా అధికారులు ప్రశాంతంగా గ్రామ సభలు నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్‌ఓలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ముండ్లమూరు: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు పనిముట్లు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వెల్లంపల్లి ఆంజనేయులు డిమాండ్ చేశారు. మండలంలోని అన్ని పంచాయతీల్లో శుక్రవారం పనుల ఎంపిక కోసం అధికారులు గ్రామ సభలు నిర్వహించారు. అందులో భాగంగా మారెళ్లలో నిర్వహించిన గ్రామ సభలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఎంపిక చేసిన పనుల్లో కార్మికుల వ్యయాన్ని తగ్గించి మెటీరియల్ కాంపోనెంట్ పెంచేలా ప్రతిపాదనలు ఉన్నట్లు కనిపిస్తుందన్నారు. ఇది జాతీయ ఉపాధి హామీ పథక లక్ష్యానికి పూర్తి విరుద్ధమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిన పనులను యంత్రాలతో కాకుండా కూలీలతో చేపించి కూలి పెంచాలన్నారు. ప్రతి కుటుంబానికి ఏడాదికి 200 రోజులు పనులు కల్పించాలని.. ప్రతి రోజూ 600 కూలి ఇవ్వాలన్నారు. పని ప్రదేశంలో సహజ మరణం పొందితే రెండు లక్షలు, ప్రమాద మరణం అయితే ఐదు లక్షలు బీమా ఇవ్వాలని గ్రామ సభలలో తీర్మానం చేపించాలని కోరారు. వ్యవసాయకార్మిక సంఘం నాయకులు శ్రీను, బ్రహ్మం, ఏడుకొండలు పాల్గొన్నారు.

సాగులో లేని భూముల పరిశీలన

తాళ్ళూరు (దర్శి): సాగులో లేని ప్రభుత్వ భూములను క్షేత్ర పరిశీలన చేయాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయాధికారి బి. ప్రసాదరావు శుక్రవారం పరిశీలన చేశారు. ప్రభుత్వ భూములను అభివృద్ధి పరిచే దిశగా ముందుకు వెళుతోందని, క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలుసుకునేందుకు పరిశీల చేస్తున్నామన్నారు. తాళ్లూరు మండలంలోని వెలుగువారిపాలెం క్షేత్ర పర్యటనలో భాగంగా వ్యవసాయాధికారి, వీఆర్వోయం. రమణారెడ్డి, వీఏఏ షేక్ సుష్మసుల్తానాలు కలిసి పరిశీలించారు. గ్రామంలో ఉన్న తోపు పోరంబోకు, వాగులు, కాలువలు, కుంటలు, చెరువులు, కొండపోరంబోకు, పశువులమేత పోరంబోకు, పట్టాలు ఇవ్వని ప్రభుత్వ భూములను పరిశీలించారు. మండలంలో ప్రభుత్వ భూమి 11288 ఎకరాలు ఉందని, అటవీశాఖ భూమి 1785 ఎకరాలు, సాగుకు నోచుకోని బీడు భూములు 2981 ఎకరాలు, సాగు చేయదగిన భూమి 5469 ఎకరాలు, గడ్డిమేత, పశువులమేత భూములు 3216 ఎకరాలు, 2–3 సంవత్సరాలుగా సాగుచేయని 4604 ఎకరాలు, ఇతర భూములు 3507 ఎకరాలు భూములను గుర్తించామన్నారు.



క్షేత్ర పరిశీలన చేస్తున్న వ్యవసాయాధికారి ప్రసాదరావు, బృందం

హెచ్‌ఎం శౌరిబాబు గుండెపోటుతో మృతి

పెద్దారవీడు: మండలంలో బద్వీడుచెర్లోపల్లి గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎల్‌ఎఫ్‌ఎల్ ప్రధానోపాధ్యాయుడు సీహెచ్ శౌరిబాబు గుండెపోటుతో శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందారు. మృతునికి ఎంఈఓలు పీ శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, యూటీఎఫ్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఓ వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి పీ ప్రభాకర్, మండల ప్రధాన కార్యదర్శులు డీ యల్లమందారెడ్డి, శ్రీనివాసులు, ఉపాధ్యాయులు చందలూరి శ్రీనివాసులు, రంగారెడ్డి, రంగారెడ్డి, కాశింసాహెబ్, లావణ్య, ఆర్‌పీపీ శ్రీనివాసులు, కాశింపీరా, వి రాజేష్, విశ్రాంతి ఉపాధ్యాయులు గోసు సుబ్బారావు ఉన్నారు.



మృతుడు హెచ్‌ఎం శౌరిబాబుకు నివాళులు అర్పిస్తున్న యూటీఎఫ్ నాయకులు

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు ప్రకాశం జిల్లా, మార్కాపురం టౌన్ కాపురస్తుడు **దుగ్గెంపూడి పిచ్చిరెడ్డి** గారి కుమారుడు **మురళీధర్‌రెడ్డి** గారి వలన సంజా యిషీ పొంది యావన్మందికి తెలియజేయునది.

ఈ క్రింది షెడ్యూలు ఆస్తులు దుగ్గెంపూడి పిచ్చిరెడ్డి మరియు నాక్లయింటుకు సంక్రమించిన జాయింటు కుటుంబ ఆస్తులు అయి ఉన్నవి. క్రింది షెడ్యూలు ఆస్తులలో నా క్లయింటుకు 1/3వ భాగం హక్కు కలదు. కాని నా క్లయింటు తండ్రి దుగ్గెంపూడి పిచ్చిరెడ్డి నా క్లయింటుకు భాగం ఉన్న విషయం మరుగుపెట్టి షెడ్యూలు ఆస్తులను ఇతరులకు విక్రయించుటన్ను మరియు అప్పులు చేసి హామీగాను క్రింది షెడ్యూలు ఆస్తులను మొత్తం తనకు హక్కుగా ఉన్నట్లు చూపించుచున్నట్లు తెలియవచ్చినది. కాబట్టి యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఎవ్వరైన దుగ్గెంపూడి పిచ్చిరెడ్డి వద్ద నుండి క్రింది షెడ్యూలు ఆస్తులకు నా క్లయింటు భాగమును మరుగుపెట్టి ఏరకమైన దస్తావేజు లను పొందినను అవి నా క్లయింటు హక్కును బద్ధపరచవని మరియు వారిపై క్రిమినల్ మరియు సివిల్ ప్రాసిక్యూషన్ జరుపబడునని ఖండితముగా తెలియజేయడమైనది. మరియు దుగ్గెంపూడి పిచ్చిరెడ్డి చేసిన అప్పులతో నా క్లయింటుకు ఎలాంటి సంబంధంలేదని అవి తీర్చవలసిన బాధ్యత నాక్లయింటుకు లేదని మరి ముఖ్యంగా తెలియజేయడమైనది.

షెడ్యూలు : ప్రకాశం జిల్లా ఒంగోలు రి.డి. మార్కాపురం సబ్.డి. పెద్దారవీడు మండలం, తోకపల్లి గ్రామం మరియు రెవెన్యూ ఇలాకా..

1) సర్వే నెంబర్లు : 1) S.No. 4/1C విస్తీర్ణం AC 0-05 సెంట్లు, 2) S.No. 4/3A విస్తీర్ణం AC 0-78 సెంట్లు, 3) S.No. 5/1 విస్తీర్ణం AC 0-09 సెంట్లు, 4) S.No. 5/3A విస్తీర్ణం AC 6-35 సెంట్లు, 5) S.No. 5/3C విస్తీర్ణం AC 4-97 సెంట్లు, 6) S.No. 25 విస్తీర్ణం AC 3-49 సెంట్లు, 7) S.No. 21 విస్తీర్ణం AC 1-94 సెంట్లు, 8) S.No. 23 విస్తీర్ణం AC 1-52 సెంట్లు, 9) S.No. 3/1A, 3/1A2, 3/1C1, 3/1C3 లలో విస్తీర్ణం AC 3-06 సెంట్లు, 10) S.No. 4/1A విస్తీర్ణం AC 0-53 సెంట్లు, 11) S.No. 4/3C విస్తీర్ణం AC 0-54 సెంట్లు, 12) S.No. 26 విస్తీర్ణం AC 2-32 సెంట్లు, 13) S.No. 20/1, 20/2, 20/3 మరియు 20/4 లలో విస్తీర్ణం AC 6-23 సెంట్లు
(2) ప్రకాశం జిల్లా, ఒంగోలు రి.డి. మార్కాపురం సబ్.డి. మార్కాపురం టౌన్ ఇలాకా ఇంటి నెంబరు 10-1052-L (సంజీవ్‌రెడ్డి నగర్) (3) పెద్దారవీడు మండలం దేవరాజుగట్టు గ్రామం ఇలాకా సర్వే నెంబరు 154/1,2,3,4 విస్తీర్ణం AC 3-36 సెంట్లు

M. Subba Reddy, Advocate. Markapur. Praksam Dist